తోటపల్లి కుడి ప్రధాన కాలువ గుండ్లకు కారకులైనవారిపై చర్యలు చేపట్టాలి

పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి
ఏపీ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు

విశాలాంధ్ర-బొబ్బిలి : మండలం అలజంగి గ్రామం వద్ద తోటపల్లి కుడి ప్రధాన కాలువకు మూడుచోట్ల పడిన గుండ్లను ఏపీ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా బుడితి మాట్లాడుతూ కేవలం 300 క్యూసెక్కుల నీరు విడుదలైతేనే ఈ విధంగా గండ్లు ఏర్పడ్డాయని ఆదే పూర్తి సామర్థ్యం లక్ష 20 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాల్సి వస్తే, కావలసిన 1200 క్యూసెక్కులు నీరు విడుదలైతే కాలువ పరిస్థితి ఏంటో అర్థంకాని స్థితిలో ఉందని పనులు నాణ్యతపై ఆవేదన వ్యక్తం చేశారు. సీతానగరం మండలం నిడగల్లు చిన్న గుడబ గ్రామాల మధ్య,ఇంకా అనేక చోట్ల కాలువ గట్టు బలహీనంగా ఉన్నాయని అక్కడ కూడా ఇదే విధంగా గండ్లు పడడానికి అవకాశాలు ఉన్నాయని, బ్యారేజీ నిర్మాణం చేస్తున్న సమయంలో కాలువల పనులు కూడా జరిగాయి. ఆనాడు జరిగిన పనులలోనాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో సాగునీరుస్తున్న కొద్ది సంవత్సరాల లోనే ఈ విధంగా కాలువలకు గండ్లు పడడంతో కాలువ పనుల్లో నాణ్యత ఏ విధంగా అర్థమవుతుందన్నారు. గతంలో సీతానగరం మండలం సువర్ణముఖి నది వద్ద భారీ గండి పడిన విషయం మనకు తెలిసిందే. దీంతోపాటు గత నాలుగు సంవత్సరాలుగా కాలువ మరమ్మతులకు ఒక రూపాయి కూడా ప్రభుత్వం కేటాయించలేదని. అనేక అనేక సాగునీటి కాలువ దుస్థితి రాష్ట్రం మొత్తం మీద ఇలాంటి ఇబ్బందులు రైతులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. అలజంగి గ్రామంవద్ద కాలువకు పెద్ద గండ్లు పడడం వల్ల మట్టి అంతా కొట్టుకుపోయి దిగువ చెరకు పంట పొలాలలో మేట వేసిందని పంట నష్టము ఏర్పడిందని రైతులకు నష్టపరిహారం అందించాలని పరిహారం తో పాటు మేటలు తొలగించుకోవడానికి రైతులకు నష్టపరిహార ఇవ్వాలని అప్పలనాయుడు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులు కాలువ నిర్మాణ పనుల పైన కళ్ళు తెరవాలి నిర్లక్ష్యం చేయబడ్డ సాగునీటి వనరులకు నిధులు కేటాయించి తక్షణమే కాలవాలల్లో పూడిక పోయినా మట్టిని తుప్పలు, డొంకాలను తొలగించడానికి నిధులు మంజూరు చేసి వ్యవసాయానికి ఉన్న ప్రాథమిక అవసరాలు కూడా తీర్చడానికి బటన్ నొక్కాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే రైతులు నొక్కే బటన్ వేరేగ ఉంటాదని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు చందక చంద్రశేఖర రావు, చిట్టి తవిటి నాయుడు, చిట్టి సూర్యనారాయణ, గెద్ద పాపినాయుడు, గౌరమ్మ,బొత్స దానమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వినూత్న పద్ధతిలో పరిశోధనలు జరపాలి

విశాలాంధ్ర - నెల్లిమర్ల: ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వినూత్న పద్ధతుల్లో పరిశోధనలు జరపాలని సెంచూరియాన్ విశ్వ విద్యాలయం ఛాన్సెలర్ పద్మశ్రీ డాక్టర్ డి.పి.పట్టనాయక్ పిలుపునిచ్చారు. ఈ నెలాఖరు నాటికీ ఛాన్సెలర్ గా ఆయన పదవీకాలం పూర్తి కానుండటంతో శనివారం ఆయనకు వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్. రాజు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఛాన్సెలర్ మాట్లాడుతూ జ్ఞానాన్ని పంచిపెట్టాలన్నారు. ఉన్నత మైన ఆలోచనలతో ముందడుగు వేయాలన్నారు. అనంతరం వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జి ఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ విశ్వ విద్యాలయంలో కొత్త కోర్సులు ప్రవేశపెట్టడంతో పాటు విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధిగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో భువనేశ్వర్ క్యాంపస్ రిజిస్ట్రార్ డాక్టర్ సుప్రియ పట్టనాయక్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.ఎస్.వి. రమణారావు,డాక్టర్ పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్. ఎస్. వర్మ, ప్రొఫెసర్ శాంతమ్మ, డీన్లు ప్రొఫెసర్ కె. వి. జి. కృష్ణమూర్తి, ప్రొఫెసర్ ఎం. ఎల్. ఎన్. ఆచార్యులు, ప్రొఫెసర్ మురళి, ప్రొఫెసర్ పుష్పలత,.అసోసియేట్ డీన్ సన్నీ డియోల్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అనుమానాస్పద మృతి

భర్త, ఆడపడుచులు పోలీసుస్టేషన్ కి తరలింపు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట పట్టణంలోని గౌరీనగర్ లో పుల్లేటి కుర్తి సంతోషి (33) అనే వివాహిత అనుమానాస్పదంగా శుక్రవారం రాత్రి మృతిచెందింది. ఎస్.ఐ తారకేశ్వరరావు, స్థానికుల వివరాలు ప్రకారం.. సంతోషిని ఆడపడుచులు లక్ష్మి, మంజుల ఇంటి వద్ద సంతోషిని కొట్టడంతో పాటు తీవ్ర వివాదానికి దిగారు. దీంతో సంతోషి మనస్తాపం చెంది ఇంట్లో ఫ్యాన్ కి ఉరి వేసుకుందని, వీరిమధ్య గొడవ జరుగుతున్న సమయంలో భర్త పుల్లేటికుర్తి నాగేశ్వరరావు ఇంటి వద్దనే ఉన్నాడని చెబుతున్నారు. అయితే నా అక్క లక్ష్మి, రాజమండ్రి నుండి నెల కిందట పుట్టింటికి వచ్చిన 6 నెలల గర్భిణీ అయిన నా చెల్లెలు వి.మంజుల అకారణంగా నా భార్యను కొట్టడంతోనే మనస్తాపంతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని ఎస్ఐ తారకేశ్వరరావు ఎదుట భర్త వెల్లడించాడు. కాగా మృతురాలు స్వగ్రామం గంట్యాడ మండలంలోని కొర్లాం గ్రామం. తెలిసిన వారి ద్వారా సమాచారం అందుకున్న మృతురాలి అన్న పంతవు నాగరాజు, ఒదినలు సంతోషి మృతదేహం వద్ద భోరున విలపించారు. నా చెల్లెలు మృతికి కారకులైన ఆడపడుచులు, నా బావ నాగేశ్వరరావును కఠినంగా శిక్షించాలని కోరారు. అతడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సీఐ సింహాద్రినాయుడు, ఎస్.ఐ తారకేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతురాలి భర్త, ఆడపడుచులు లక్ష్మీ, మంజులను స్టేషన్ కి, మృతదేహాన్ని సీహెచ్సీ మార్చురీకి తరలించారు.

సచివాలయంలో ప్రారంభమైన రిజిస్ట్రేషన్లు

కుమరాం సచివాలయంలో మొదటి రిజిస్ట్రేషన్

విశాలాంధ్ర-జామి: మండలంలో అన్ని సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేసుకునే సదుపాయం అందుబాటులోకి వచ్చింది. తాజాగా కుమరాం సచివాలయంలో మొట్ట మొదటి రిజిస్ట్రేషన్‌ను శనివారం నిర్వహిం చారు. ఎస్ కోట సబ్ రిజిస్టర్ శ్యామల ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి గోపాల్ కృష్ణ, పంచాయతీ సర్పంచ్ పిన్నింటి ఆదిలక్ష్మి, ఎంపీటీసీ కంది పద్మావతి, గ్రామ నాయకులు పిన్నింటి రవికుమార్, కంది నర్సింగరావు తదితరుల సమక్షంలో మొదటి రిజిస్ట్రేషన్ చేపట్టారు. కుమరాం గ్రామానికి చెందిన బండారు సూర్యనారాయణ కుమారుడు బండారు సతీష్ రిజిస్ట్రేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నమరాజుపేట పిఎసిఎస్ సీఈవో పిన్నింటి అప్పలనాయుడు బ్యాంకు తరఫున వచ్చి రిజిస్ట్రేషన్ లో పాల్గొన్నారు. మండలంలో మొదటి రిజిస్ట్రేషన్ తమ సచివాలయంలో జరగడం ఎంతో ఆనందంగా ఉందని గ్రామ పెద్దలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పేర్ని నాని... నోరు అదుపులో పెట్టుకో...

జనసేన నాయకులు గురాన అయ్యలు వార్నింగ్

ఫోటోకు చెప్పుల దండవేసి నిరసన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : వైఎస్సార్సీపీ మాజీ మంత్రి పేర్ని నాని పవన కళ్యాణ్‌పై చెప్పులు చూపించి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం ఉదయం జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు నేతృత్వంలో పేర్ని నాని ఫోటోకు చెప్పులు దండవేసి, పేర్ని నాని మాటలు వెనక్కి తీసుకోవాలని,నానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్థానిక ఆర్.టి.సి. కాంప్లెక్స్ వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ మాజీ మంత్రి పేర్ని నాని నోరు అదుపులో పెట్టుకోవాలని,లేని పక్షంలో చెప్పులవర్షంతో నానిని ముంచుతామని గట్టిగా హెచ్చ రించారు. ముందుగా పవన్ కళ్యాణ్ ఏ సందర్భంలో వైసీపీ నాయకులకు చెప్పు చూపించారో తెలుసుకోవాలని, పవన్ ను రెచ్చగొట్టేందుకు దత్తపుత్రుడని, ప్యాకేజీ స్టార్ అని ఊరకుక్కల్లా వైసీపి నాయకులంతా తప్పుడు వ్యాఖ్యలు చేయడం వలనే పవన్ కళ్యాణ్ ఆ రోజు అధారం లేకుండా తప్పుడు కూతలు కూస్తే చెప్పుతో కొడతామని అన్నారు. పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో కౌలు రైతులకు కోట్లాది రూపాయలు సహాయం చేస్తున్నారని, ఎప్పుడూ దమ్ముకోసం మాట్లాడే ఈ దమ్మున్న వైసీపీ నాయకులు పవన్ సహాయంలో కొంతైనా చేసి దమ్మున్న నాయ కులమని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు ఆదాడ మోహనరావు, జనసేన ఝాన్సీ వీర మహిళ మాతా గాయిత్రి, నాయకులు వంక నరసింగరావు, దంతులూరి రామచంద్ర రాజు, త్యాడ రామకృష్ణారావు(బాలు),ఎంటి రాజేష్,పిడుగు సతీష్, వి.రవీంద్ర, తోటపాలెం వాసు, ఎం. పవన్‌కుమార్, వి.నవీన్ కుమార్ ,సాయి, భార్గవ్, అఖిలాష్, అప్పలనాయుడు, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అవసరాలు తీర్చేందుకే జగనన్న సురక్ష



విశాలాంధ్ర-కొత్తవలస: ప్రజల అవసరాలు తీర్చేందుకే జగనన్న సురక్ష ప్రారంభిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి పాపారావు తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో ఎంపీడీవో వైపద్మజ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వో, ఈఏ, డిఎ తదితరులతో సురక్ష అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, పిఎసిఎస్ చైర్మన్ గోరపల్లి జయ ప్రకాష్ నారాయణ, ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి పాపారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ ఈనెల 23న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు 24వ తేదీ నుంచి అన్ని సచివాలయ కేంద్రాల్లో పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక శిబిరం ఏర్పాటుచేసి తొమ్మిది రకాల సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందన్నారు, శనివారం నుంచే అక్కడికక్కడే ఇచ్చేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు, రెండు బృందాలుగా ఎంపీడీవో, డిప్యూటీ తహసిల్దార్ ఒక బృందంగా ఎమ్మార్వో ఇవోపిఆర్డి మరోబృందంగా విభజించి పర్య వేక్షిస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ మిశ్రా, మండల విద్యాశాఖధికారి జిశ్రీదేవి, ఈవోపీఆర్డి ధర్మారావు, అప్పారావు పాల్గొన్నారు.

జగనన్న ఆణిముత్యాలు కు సన్మానం

విశాలాంధ్ర-భోగాపురం: జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా భోగాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2022-23 విద్యాసంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో పాఠశాల స్థాయిలో మొదటి మూడు ర్యాంక్ లు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సన్మానించారు. మొదటిమూడు స్థానాలలో లో లెంక ప్రవల్లిక,ఇనకోటి సంధ్య,సూర్ని చాందిని లు నిలిచారు. మొదటి స్థానానికి 3000,బంగారు పతకం,ప్రశంసా పత్రం, రెండవ స్థానానికి 2000, రజిత పతకం,ప్రశంసా పత్రం ,మూడవ స్థానానికి 1000 తో పాటు కాంస్య పతకంతో పాటు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు కొమ్మూరు సుభూషణరావు, పడాల భాను ప్రకాష్, పడాల శ్రీనివాసరావు, రౌతు వాసు,పాఠశాల చైర్మన్ ఇనకోటి పుష్ప,ఉపాధ్యాయులు ముద్దన శ్రీనివాసరావు, కె.వి.ఎ ఎం రాజు, ఆళ్ల శ్రీనివాసరావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వచ్చే సార్వత్రిక ఎన్నికలలో టిడిపి గెలుపునకు కలిసి కృషి చేద్దాం

పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంధ్యారాణి

విశాలాంధ్ర-మెంటాడ: మండలంలోని కంటుబుక్త వలస గ్రామంలో శనివారం టిడిపి మండల అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు అధ్యక్షతన మండల క్లస్టర్ ఇన్ చార్జ్ లు, బూత్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు, సీనియర్ నాయకులు, కార్యకర్తల తో పార్టీ బలోపేతం, భవిష్యత్తులో జరిగించు కార్యక్రమంలోపై చర్చా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలలో మనమందరం కలిసి టిడిపి విజయానికి కృషిచేయవలసిన బాధ్యత ఉందని అన్నారు. మొన్న జరిగిన టిడిపి మహానాడులో విడుదల చేసిన మేనిఫెస్టో అంశాలపై గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి మహిళకు, రైతులకు, నిరుద్యోగ యువతకు అన్ని అంశాలను వివరించాలని మహిళలకు లబ్ధి చేకూర్చే మహాశక్తి పథకం ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కోరారు. వైసిపి ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో ఓటమిపై పట్టుకుందని తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను రహస్యంగా తొలగిస్తున్నారని ఒకే ఇంటి నెంబర్ తో సంబంధం లేని వ్యక్తులను వాటర్లుగా చేర్పిస్తున్నారని గ్రామాలలో గల క్లస్టర్, యూనిట్, బూత్ సభ్యులు, ఇన్చార్జులు అప్రమత్తంగా ఉండాలని అటువంటి వాటిని గ్రామాలలో అడ్డుకోవాలని ఆమెఅన్నారు . వైసీపీ కాలం ముగుచిందని, అధిక ధరల భారం నుండి ప్రజలకు విముక్తి కలుగుతుందని వైసిపి పాలనలో సంక్షేమం అభివృద్ధి ఎక్కడైనా మచ్చు కైన కనిపించలేదని , కరెంటు కోతలతో ప్రజలు అల్లాడిపోతున్నారని, ఈ నాలుగేళ్ల పరిపాలనలో పిచ్చి తుగ్లక్ పాలను గుర్తుకొచ్చిందని ఎద్దేవ్ చేశారు. సమావేశంలో ప్రతి కార్యకర్తను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గెద్ద అన్నవరం, మండల ప్రధాన కార్యదర్శి గురు నాయుడు, గొర్లే ముసలి నాయుడు, సాలూరు నియోజకవర్గ యువజన అధ్యక్షులు ఎంపీటీసీ రెడ్డి ఎర్నాయుడు, ఎంపీటీసీ గుమ్మడి ప్రవీణ్, సీనియర్ నాయకులు రెడ్డి ఆదినారాయణ చిన్ననాయుడు రెడ్డి రాజగోపాల్ సత్యం సత్యనారాయణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పీరుబండి జన్మదిన వితరణ

విశాలాంధ్ర-గంట్యాడ: మండలంలోని రామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిషత్ అధ్యక్షురాలు పీరు బండి హైమావతి, జిల్లా ఎస్సీ సెల్ సంగంచైర్మన్ పీరు బండి జైహింద్ కుమార్ గార్ల తనయుడైన లోకేష్ కుమార్ 21వ పుట్టిన రోజు సందర్భంగా శనివారం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పుస్తకాలు పెన్నులు బహుకరించారు. మరియు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం గంట్యాడనకు ఫ్రిడ్జ్ బహుకరించినారు నరవ గ్రామంలో గల ఉపకేంద్రమునకు కూడా రక్త పరీక్ష యంత్రమును బహుకరించారు పాఠశాల నందు జరిగిన జన్మదిన కార్యక్రమానికి మండలంలో గల జడ్పిటిసి సభ్యులు వినరసింహమూర్తి మరియు వివిధ గ్రామాల సర్పంచులు అభిమానులు భారీగా విచ్చేసి వారి తనయునికి శుభాకాంక్షలు తెలిపారు. వారి కుమారుడు ప్రస్తుతం ఢిల్లీలో ప్రఖ్యాతి చెందిన ఒక ఐఏఎస్ కోచింగ్ సెంటర్లో సివిల్స్‌లో శిక్షణతీసుకుంటున్నారు ఇదే కార్యక్రమంలో జగనన్న ఆణి ముత్యాలకు గాను ఎంపికకాబడ్డ సదర్ పాఠశాలలో నలుగురు విద్యార్థులకు సైంటిఫిక్ క్యాలిక్యులేటర్లను బహుకరించారు.కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో భానుజీరావు ఎంఈఓ విజయలక్ష్మి, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శీతలవర్మ వైసిపి నాయకులు గ్రామ పెద్దలు హాజరయ్యారు.

మండలంలో జగనన్న ఆణిముత్యాలు : విద్యార్థులకు ప్రోత్సహకాలు

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోచర్ల ఆవరణలో ప్రధాన ఉపాధ్యాయుల అధ్యక్షతన పంచాయతీ సర్పంచ్ సమక్షంలో ఎస్ఎం ఆధ్వర్యంలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో ప్రథమస్థానంలో దేవతోటి సాయి కుమార్, ద్వితీయస్థానంలో నీలాతి భార్గవి, తృతీయస్థానంలో చింతాడ కనక మహాలక్ష్మిలకు 3000, 2000, 1000లతో పాటు బంగారం, రజతం, కాంస్య, పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేయడం జరిగింది.

నిడగల్లులో జగనన్న ఆణిముత్యాల వేడుకలు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని నిడగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జగనన్న ఆణిముత్యాల వేడుకలు హెచ్ఎం మరడాన శివున్నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. 2022-23 విద్యాసంవత్సరంలో పాఠశాలస్థాయిలో కె.రాజేష్ 557 మార్కులతో ,ప్రథమస్థానములోను , బి.హేమంత్ 533 మార్కులతో ద్వితీయస్థానములో,వి.జగదీష్ 526తృతీయస్థానములోను నిలిచినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా అందజేసిన నగదు, ప్రసంశాపత్రాలను,జ్ఞాపికలను సర్పంచ్ రావిపల్లి ఆరుద్రమ్మ, మండల ఉపాధ్యక్షుడు తోడబండి సూర్యనారాయణ, మాజీ ఎంపిపి శనపతి ప్రసాద పాత్రుడు, గ్రామ పెద్దలుగాజాపు శ్రీనివాసరావు, పరువాడ తిరుపతిరావు, పాఠశాల చైర్మన్ కనుగుడ్డి ఉషారాణి గారిచేతులమీదుగా అందజేసారు. మంచి పలితాలు సాధించిన విద్యార్థులను, వారిలో ఉత్తమ పలితాలు సాధించే దిశగా కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బందిని వారంతా అభినందించారు. ఈకార్యక్రమంలో తల్లిదండ్రులు, పాటశాల సిబ్బంది, విద్యార్థులు తెలిపారు.

జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం

విశాలాంధ్ర-సీతంపేట : ఏరియా ఆసుపత్రిలో ప్రధానమంత్రి టీబి ముక్తభారత్ అభియాన్ పౌష్టి ఆహారం కిట్‌లను ఆర్ప్ సంస్థ, రెడ్‌క్రాస్ సహకారంతో నిర్వహించారు. కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరెంట్ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ క్షయ వ్యాధితో బాధపడుతున్న వారికి ఈ పౌష్టికాహారికి కిట్లు అందిస్తున్న సంస్థ వారికి అభినందనలు తెలియజేశారు. అలాగే ప్రతి ఒక్కరు ఈ పౌష్టికాహారం తిని క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీరామ్ మూర్తి చైర్మన్ రెడ్ క్రాస్.పార్వతిపురంమన్యం జిల్లా వారు మాట్లాడుతూ ఈ కిట్లను 67 మందికి పంపిణీ చేయడం జరిగింది ప్రతి ఒక్కరూ ఆరు నెలలపాటు పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి శంకర్రావు మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతాల్లో కార్యక్రమంలో వారి కొంత చేయూత ఇవ్వడం జరుగుతుందని ఈ కిట్లో 7 రకాల వస్తువులుతో పాటుగా, రూ.500లను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్రావు, డాక్టర్ గౌరీ శంకర్, చిన్న రావు, రెడ్ క్రాస్.టీవీ ఇన్స్పెక్టర్లు, ఆర్ప్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బ్రిడ్జిని నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు



విశాలాంధ్ర-కురుపాం: మండలంలో మొండెంఖల్ పంచాయతీలో గల ఇచ్చాపురం దగ్గర ప్రధాన రహదారి వద్ద ఉన్నటువంటి పురాతనమైన బ్రిడ్జిని తొలగించి వెంటనే నూతన బ్రిడ్జిని నిర్మించాలని ప్రభుత్వానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు డిమాండ్ చేశ్శారు. శనివారం తాను సిపిఎం పార్టీ నాయకులతో కలిసి ఆ బ్రిడ్జిని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొండెంఖల్ నుండి నీలకంఠాపురం వయా సీతంపేట, శ్రీకాకుళం జిల్లాకు ద్విచక్రవాహనాలు, మరియు బస్సులు, ఆటోలు, కమాండర్లు, ట్రక్కులతో వందల మంది ప్రజలు నిత్యం తిరుగుతుంటారని గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కూడా చాలామంది పోగొట్టుకున్నారని అటువంటిది ఈ బ్రిడ్జి చాలా ఇరుకుగా మలుపు వద్ద ఉందని రెండు ద్విచక్ర వాహనాలు వేగంతో ఎదురైతే తప్పకుండా ప్రమాదం జరుగుతుందని అంతేకాకుండా ఇది చాలా పురాతనమైనది కనీసం బ్రిడ్జి కి రక్షణ గోడలు గోడలు కూడా సరైనవి లేవని ఒకవైపు పూర్తిగా రక్షణ గోడ లేదని ఏదైనా వాహనం అదుపు తప్పితే నేరుగా గెడ్డ లో పడి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నందు ప్రజలు ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చొరవ తీసుకొని విస్తీర్ణం ఎక్కువతో కూడిన నూతన బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రజలు ప్రాణాలను కాపాడాలని సిపిఎం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కోలక అవినాష్, మండంగి రమణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆణిముత్యాలను సత్కరించిన కలెక్టర్

విద్యార్థిదశ ఎంతో కీలకం
రూ.17లక్షల నగదు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: మనిషి వ్యక్తిత్వ వికాసానికి, సమాజాభివృద్ధికి విద్యార్థిదశ ఎంతో కీలకమని, దాన్ని సద్వినియోగం6చేసుకోవాలని కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. శనివారం పట్టణంలోని సి-కన్వెన్షను సెంటరులో ఏర్పాటుచేసిన జగనన్న ఆణిముత్యాల కార్యక్రమానికి జిల్లా కలెక్టరు ముఖ్య అతిథిగా విచ్చేసారు. కార్యక్రమంలో కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన 43 విద్యార్థులకు రూ.17లక్షల నగదు బహుమతులు ప్రదానం చేశారు. నియోజకవర్గం, జిల్లా,రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి సన్మానానికి జిల్లా నుండి కర్రిషర్మిల, పాలక గురునాథ్, ఆరిక నందిని ఎంపికయ్యారని, వారికి ఈనెల 25న ముఖ్యమంత్రి చేతులమీదుగా సన్మాన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఉమ్మడిరాష్ట్రంలో ఉత్తీర్ణత ఫలితాలలో వెనకుండే విజయనగరం జిల్లానుండి పార్వతీపురంజిల్లా ఏర్పడినదని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల ఉమ్మడి కృషితో పదవతరగతిలో రాష్ట్రంలోనే ఉత్తీర్ణత శాతంలో మొదటిస్థానం సంపాదించి జిల్లా ప్రత్యేకత చాటుకున్నదని తెలిపారు. ఈ విజయంలో కృషిచేసిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. ప్రభుత్వం విద్యకు అధికప్రాధాన్యమిస్తున్నదని, నాడు-నేడు కార్యక్రమంద్వారా మొదటి విడతలో 145 కోట్లరూపాయలను మౌలిక సదుపాయాల కొరకు ఖర్చుచేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పదవతరగతిలో ఉత్తీర్ణత శాతంలో మొదటి స్థానం సాధించుటకు సరైన ప్రణాళిక, ఆదేశాలు అందజేసిన జిల్లాకలెక్టరుకు అభినందనలు తెలిపారు.

నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పిన, విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా పౌష్టికాహార పంపిణి, జాతీయ ఐక్యత పొంపొందించేలా అందరికీ ఏకరూప దుస్తులు, విద్యార్థులను ప్రోత్సహించేలా ఉపకార వేతనాలు అందిస్తున్నారని తెలిపారు. శాసనమండలి సభ్యులు పాలకపాటి రఘువర్మ మాట్లాడుతూ మన్యం వెనుకబడిన జిల్లా కాదని మకుటంలేని జిల్లాగా నిరూపించుకొందని, భవిష్యత్తులో కూడా ఇదేస్ఫూర్తి కొనసాగించాలని కోరారు. ఈ విజయసాధనలో కష్టపడి పనిచేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులకు చక్కని చదువు చెప్పేందుకు కృషిచేస్తుం టారన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జూనియర్ కళాశాల, హైస్కూలు విద్యార్థులను, ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానిస్తున్నామన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాలల వారీగా, నియోజకవర్గసాయిలో సన్మాన కార్యక్రమాలు నిర్వహించి, నేడు జిల్లా స్థాయిలోనిర్వహించగా, 25న రాష్ట్ర స్థాయిలో సన్మాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లానుండి అయిదు వర్గాల జూనియర్ కళాశాలలకు చెందిన 19మంది విద్యార్థులకు, ఏడువర్గాల పాఠశాలలకు చెందిన 24 మంది విద్యార్థులకు మొదటి బహుమతిగా యాబది వేలరూపాయలను, రెండవ బహుమతిగా ముప్పది వేలరూపాయలు, మూడవ బహుమతిగా పదిహేనువేల రూపాయలు చొప్పున పదహేడు లక్షల రూపాయలను బహుమతిగా విద్యార్థులకు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఒకేషనల్ విద్యాశాఖాధికారి మంజుల వీణ, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు వి.సూర్యనారాయణ ప్రసంగించి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ బోనుగౌరీశ్వరి, వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్



విశాలాంధ్ర - పార్వతీపురం: జగనన్న సురక్ష కార్యక్రమంలో పరిష్కరించిన ధరఖాస్తుల వివరాలను, పరిష్కరించకపోతే అందుకుగల కారణాలతో కూడిన వివరాలను సచివాలయాల వారీగా పంపించాలని ముఖ్యమంత్రి కార్యాలయం సెక్రటరీ ఆర్. ముత్యాలరాజు, అదనపు సెక్రటరీ డా.ఎన్.భరత్ గుప్తా తెలియజేసారు. శనివారం జిల్లా కలెక్టర్లు, జాయింటు కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జగనన్న సురక్ష కార్యక్రమ నిర్వహణపై మార్గదర్శకాలను తెలియజేసారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్రెడ్డి ఈనెల 23న ప్రారంభిస్తున్న ఈ కార్యక్రమంలో జూలై 1న మొదటి కేంపు జరగాలని, చివరికేంపు ఆగష్టు1తో ముగిసే విధంగా కార్యక్రమం రూపొందించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టరు నిశాంత్‌కుమార్, జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావులు పాల్గొన్నారు.
అతిసార బాదితులను పరామర్శించిన డిఎం హెచ్ఓ..

అతిసార గ్రస్తులను పరామర్శిస్తున్న డిఎం హెచ్ఓ



విశాలాంధ్ర -కురుపాం: కురుపాం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుమ్మలక్ష్మీపురం మండలం బొడ్డిడి గ్రామంకి చెందిన డయేరియా బాధితులను పరామర్శించిన పార్వతీపురం మన్యం డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ జగన్నాథరావు రోగులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను జగన్నాథ రావు. తదితరుల పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-బెలగాం : పార్వతిపురం మున్సిపాలిటీ కొత్తవలస దుర్గాదేవి ఆలయం ఎదురుగా గల శ్రీ సూర్య వర్మ హాస్పిటల్ వద్ద ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12:30 నిమిషముల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడునని జనరల్ ఫిజీషియన్ & డయాబెటాలజీ డాక్టర్ సాగర్ వర్మ కె.కె తెలిపారు. ఈ మెడికల్ క్యాంప్ సర్వీస్ లో హెచ్.బి.ఏవన్ సి అవసర మైనవారికి ఉచితంగా పరీక్షలు చేయబడినని అనేక సమస్యలను తనిఖీ గ్యాస్ట్రిక్ సమస్య తనిఖీలు థైరాయిడ్ తనిఖీలు సలహాలు అన్ని జనరల్ చెకప్ లు చేయబడినని తెలిపారు ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు.

మీ చదువులే మీకు బంగారు భవిష్యత్తు..



విశాలాంధ్ర-పాలకొండ: మీ చదువులే మీకు బంగారు భవిష్యత్తు అని అందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి విద్య పట్ల వైద్యం పట్ల ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని స్థానిక వైసిపి పట్టణ అధ్యక్షుడు ఐదవ వార్డు కౌన్సిలర్ వెలమల మన్మధరావు అన్నారు. శనివారం స్థానిక పోస్ట్ ఆఫీస్ రోడ్ లో గల బాలికల ఉన్నత పాఠశాలలో జగనన్నఆణిముత్యాలు కార్యక్రమం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు గుడ్ల రేణుక దేవి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం జగనన్న ఆణిముత్యాలకు ఎంపికైన ముగ్గురు విద్యార్థినీలకు.. తాడేల సాద్విక.జంప తారకేశ్వరి, డొకర రామలక్ష్మి లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో. 13వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ భాసూరుకాంతారావు. 12.15.16.18.వార్డుల కౌన్సిలర్స్ కోడెంవిజయ్‌కుమార్. కడగల వెంకటరమణ, తుమ్మగుంట శంకర్రావు. కిల్లారి మోహన్‌రావు. టీకి రామకృష్ణ.ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళ గిరిజన ఉద్యమ నేత మండంగి బొంకు మృతి



విశాలాంధ్ర-బెలగాం : శ్రీకాకుళ గిరిజన ఉద్యమ నేత మండంగి బొంకు శుక్రవారం రాత్రి తోలుంగూడలో తన నివాసంలో మృతి చెందారు. బొంకుకు గిరిజన సంఘం నాయకులు, సిపిఎం నాయకులు, ప్రజా ప్రతినిధులు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు మాట్లాడుతూ శ్రీకాకుళం గిరిజన ఉద్యమంలో కోరన్న, మంగన్నలతో సహచరుడుగా ఉద్యమంలో పాల్గొన్నారని కొరన్న, మంగన్న లపై కాల్పులు జరిపినప్పుడు పక్కనే ఉన్నారని వారి ప్రాణ త్యాగంతో ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడానికి బొంకు, వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం, చౌదరి తేజేశ్వరరావు నాయకత్వంలో పల్లేరుక రఘురాములు, కొండ గొర్రి లచ్చన్న, ఆరిక గుంపస్వామి, సుంచులు, సోములు, రసూల్ లతో కలసి ఉద్యమాన్ని నిర్మించారని గిరిజన ప్రాంతంలో భూస్వాములు, ప్రభుత్వ అధికారుల దౌర్జన్యాలకు వెట్టిచాకిరీకి, భూమికోసం, భుక్తి కోసం జరిగిన శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాటంలో బొంకు చాలా కీలకమైన పాత్ర పోషించారన్నారు. కామ్రేడ్ చౌదరి తేజేశ్వరరావుతో బొంకు 3 సంవత్సరాల పాటు సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవించి వచ్చారని తిరిగి జైలు నుంచి వచ్చిన తర్వాత గిరిజన సంఘం, సిపిఎంలో చేరి ఈ ప్రాంతంలో ఉన్న గిరిజనుల సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమించారని ఉపాధి హామీ, అటవీ హక్కుల చట్టం రావడానికి పోరాటాల్లో పాల్గొన్నారని అన్నారు. మండంగి బొంకుకు మొదటి భార్య బంగారి చనిపోగా రెండవ భార్య గౌరీ, ముగ్గురు కుమారులు కడాయి, మాసయ్య, అడ్డమేశ్వరరావు వున్నారని అడ్డమేశ్వరరావు ఒబ్బంగి ఎంపిటిసిగా రెండు పర్యాయాలు గెలిచారని, కుమార్తెలు కొంజమ్మ, సుశీలమ్మ, మాసి, కుమారి ఉన్నారన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొల్లి గంగు నాయుడు, కొలక అవినాష్ కుమార్, గిరిజన సంఘం జిల్లా నాయుకులు కె. సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

ఎండలు బాబోయ్ ఎండలు...

రుతుపవనాల జాడ కనిపించక భీతిల్లుతున్న ప్రజలు....
మూడు రెట్లు పెరిగిన కరెంటు బిల్లులు

విశాలాంధ్ర, పార్వతీపురం/సీతానగరం: ఎండలు బాబోయ్ ఎండలు అంటూ ఎక్కడ చూసిన, ఎక్కడ మాట్లాడిన, ఎక్కడ గుసగుసలాడిన ఇదేటాపిక్ తప్ప మరో అంశం లేదు. ఎన్నడూ ఇటువంటి ఎండలు చూడలేదని అటువృద్ధులు, ఇటు యువతీయువకులు, మరో వైపు బాటసారులు,ప్రయాణికులు,ఉద్యోగులు, చిరువ్యాపారులు,కార్మికులు, కర్షకులు,మహిళలు, ఉపాధి హామీ పథకం వేతనదారులు, షాపుల యజమానులు, చివరకు ఆటలాడుకునే చిన్నారులు ఇలా అన్నివర్గాల్లో ఎండతో ఎలాఈరోజు గడుస్తుందని బావిస్తున్నారు.ఉదయం అరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఎండల తీవ్రత ఒకే విధంగా ఉండటం గమనార్హం.ఎండలకు అంతా డ్రింకులు, సోడాలు,లస్సీలు, చల్లని నీరు,శీతలపానీయాలు త్రాగుతూ రోజంతా గడుపుతున్నారు. వ్యసనాలు ఉండేవారు చల్లని బీర్లు తాగుతున్నారు. ఇలా ఎవరిని కదిపిన కలికాల ప్రభావం ఎక్కువగాఉండి ఎండలతో, ఉక్కబోతతో ఎలా రోజు గడుస్తుందని చూస్తున్నారు.ఎన్నడూ లేనంతగా చివరకు జూన్ మొదటి వారంలో వచ్చే నైరుతి రుతుపవనాల జాడ కూడా కనిపించక వారంతా భయాందోళన చెందుతున్నారు. ఏ గ్రామంలోచూసిన, ఏ పట్టణంలోచూసిన, ఏమండలంలో చూసిన 45డిగ్రీల ఉష్ణోగ్రతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరైన సందర్భం నెలకొంది. మే నెల 15తరువాత, జూన్ నెలలో రైతులు విత్తనాలు గూర్చి కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగేవారు. నేడు ఆపరిస్థితి ఎక్కడా కనిపించలేదు. అసలు ఖరీఫ్ సీజన్ ఎప్పుడూ వస్తుందో తెలియని పరిస్తితి నేడు నెలకొందని రైతులు చెబుతున్నారు గతవదేళ్లలో ఇటువంటి పరిస్థితులు చూడలేదని,రుతుపవనాలు రాకపోవడంతో వానలుపడక వ్యవసాయంపై దీని ప్రభావం పడుతోందని, పంటలసాగు, పంటల దిగుబడి తగ్గిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం, ఉపరితల ద్రోణి, అల్పపీడనాలు వంటివి లేకపోయిన తరుణంలో అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపోర్‌జాయ్ తుపాను ప్రభావంతోనైనా చల్లదనం, రుతు పవనాలు వస్తాయేమోనన్న ఎదురు చూసిన మనకు నిరాశే మిగిలింది. జూన్ రెండో వారం తర్వాత గరిష్ట ఉష్ణోగ్రతలు 40డిగ్రీలకంటే బాగా తగ్గిపోతాయి. కానీ ఈసారి దానికి భిన్నంగా 40 డిగ్రీలకంటే ఎక్కువగా ఉండటం, వాతావరణంలో తేమశాతం పెరగడంవల్ల ఉక్కపోత ఎక్కువగా ఉంటుందని, దీనివల్ల ప్రజలు ఉక్కిరిబిక్కిరైన సందర్భం నెలకొంటుందని స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పటికైనా వరుణ దేవుడు, ప్రకృతి కరుణించి చల్లవరిచేలా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు. మరో వైపు ఎన్నడూ లేనివిధంగా ఎండల తీవ్రత కంటే భయపడే విధంగా మూడు రెట్లు అధికంగా కరెంటు బిల్లులు జూన్ నెలలో రావడంతో ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. ఇంత పెద్దఎత్తున కరెంటు బిల్లులు ఎన్నడూ రాలేదని అన్ని వర్గాల ప్రజలు చెప్పడం గమనార్హం.

పాఠశాలల పిల్లలకు సెలవులు ఇవ్వండి

వాతావరణంలో ఎడతెరగని ఎండల తీవ్రత కారణంగా 1నుండి పదోతరగతి చదివే పిల్లలకు వారంరోజులపాటు ఉపశమనం కలిగించే చర్యలు పాటించే అంశంపై ప్రభుత్వం దృష్టి సారించాలి.ఒక వారం రోజుల పాటు సెలవులు ఇవ్వండని తల్లిదండ్రులంతా విజ్ఞప్తి చేస్తున్నారు. ఈవారంలో ఒంటి పూట బడులు వల్ల ఎన్నో ఇబ్బందులు పడ్డామని వారు తెలిపారు.

పచ్చదనంపై దృష్టి పెట్టాలి

రోజు రోజుకు పర్యావరణంలో మార్పులను ప్రభుత్వం గమనించి పచ్చదనంగూర్చి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టాలి. మొక్కలు పెంపకం గణనీయంగా తగ్గినసందర్భంలో రోజురోజుకు రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో మొక్కలు కొట్టే విషయాన్ని అడ్డుకోవాలి. మొక్కలు పెంపకం గురించి ఆలోచన చేస్తూ, మొక్కలు నరకడానికి ఇచ్చే అనుమతులను పూర్తిగా నిషేధించాలి.

సీతానగరం మండలకేంద్రంలో బస్ షెల్టర్ ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర -సీతానగరం: సీతానగరం మండలకేంద్రంలో బస్‌షెల్టర్ లేక ప్రయాణాలుచేసే ప్రయాణికులు, విద్యార్థినీ విద్యార్థులు, ఉద్యోగులు, చివరకు ట్రాఫిక్ నిబంధనలు అమలుచేస్తున్న పోలీసులు సైతం మండుటెండల్లో ఉండాల్సి వస్తుంది.సీతానగరం, బలిజి పేట, మక్కువ మండలాలకు సీతానగరం బస్ స్టాప్ ప్రధానస్టాప్ గా ఉంటుంది. ఇక్కడి నుంచి పెద్దఎత్తున ప్రయాణికులు ప్రయాణాలు చేస్తుంటారు. బస్సుకోసం గంటల తరబడి ఎండల్లోనే నిరీక్షణ చేయాల్సి వస్తుందన్నారు. అటు బొబ్బిలి, విజయనగరం, విశాఖ ఇటు పార్వతీపురం వైపు రెగ్యులర్ గా ప్రయాణించే వారు సైతం బస్ షెల్టర్ లేక పడే ఇబ్బందులు అంతా ఇంతాకాదని పలువురు తమ ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా ప్రయాణికుల అవస్థలు వర్ణణాతీతం . ఇక్కడ కనీసం నీడనిచ్చే చెట్టు కానీ, ఒక్కషాపు కానీ లేకపోవడం గమనార్హం.వివిధ పథకాలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రజా ప్రతినిధులు సీతానగరం బస్ స్టాప్ వద్ద షెల్టర్ ఏర్పాటు చేయండి మహాప్రభో అని వేడుకుంటున్నారు. విద్యార్థి సంఘాలు కూడా బస్ షెల్టర్ ఏర్పాటు చేయండని విజ్ఞప్తి చేశారు.నియోజక వర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్న ఎమ్మెల్యే జోగారావు స్పందించి ఇక్కడ బస్ షెల్టర్ ఆవశ్యకతను గుర్తించి సీతానగరంలో ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కె. శ్రీనివాసరావు కోరారు.

ఓటర్ల జాబితా పరిశీలన, గృహ మ్యాపింగుపై నియోజకర్గ శిక్షణ

విశాలాంధ్ర-పార్వతీపురం: ఓటర్ల జాబితా పరిశీలన, గృహాల మ్యాపింగుపై టీడీపి నేతలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వాటిపై అప్రమత్తంగా ఉండాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, టీడీపి నియోజక వర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు పిలుపు నిచ్చారు.శనివారం పట్టణంలోని లయన్స్ కళ్యాణమండపం వద్ద పార్వతీపురం నియోజకవర్గంలోని మూడుమండలాల తెలుగుదేశంపార్టీ బూత్ ఇంచార్జిలకు, యూనిట్ ఇంచార్జిలకు, క్లస్టర్ ఇన్చార్జులకు , పార్టీ క్రియాశీలక నేతలకు ఓటరులిస్టు వెరిఫికేషన్, హౌస్ మేపింగుపై అవగాహన శిక్షణాకార్యక్రమంను నిర్వహించారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా టీడీపీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటి కప్పుడు ఓట్లు ఆన్లైన్లో పరిశీలన చేసుకోవాలని కోరారు. టీడీపి సానుభూతి పరుల ఓట్లు తొలగిం చేందుకు వైఎస్సార్సీపీనేతలు చేస్తున్న ఆగడాలను కట్టడిచేసేందుకు అంతా కలిసికట్టుగా ఉండి ఎదుర్కోవాలని సూచించారు. ఆన్లైన్ ఓటర్ల జాబితా మార్పులు, చేర్పులు గమనించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలను తూచ తప్పకుండా పాటించాలని, ఇటీవల విడుదల చేసిన మ్యానిఫెస్టోను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈసమావేశానికి పరిశీలకులుగా కోడూరు శ్రీనివాసరావు హాజరై పలు అంశాలను వివరించారు.ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ డి.శ్రీదేవి,మాజీ ఏఎంసి చైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు, అరకుపార్లమెంటు ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకటనాయుడు, ఎస్సీ సెల్ నాయకులు గర్భాపు ఉదయభాను, పట్టణపార్టీ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, పార్వతీపురం, సీతానగరం మండలాల పార్టీఅధ్యక్షులు దొగ్గ మోహన్, కొల్లి తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శులు సిరిపురపు భాస్కరరావు, బోను దేవీచంద్రమౌళి, రౌతు వేణుగోపాలనాయుడు, కౌన్సిలర్లు కోలా మధు, బడే గౌరునాయుడు, తాతపూడి వెంకటరమణ, కోలా బాబు,నారాయణరావు, కెంగువ సుధీర్, బంకవల్లి రవికుమార్, తాన్న ప్రసాద్, గొంగాడ రామమూర్తి, మరిశర్ల కార్తీక్ నాయుడు, శంబంగి తిరుపతిరావు, బేత లక్ష్మణరావు, మరియదాస్, జాగాన రవిశంకర్, బుడితి శ్రీనివాసరావు, సాధు రాంబాబు, మూడుమండలాల టీడీపీ క్రియాశీలక నాయకులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకం క్యాంపులను విజయవంతం చేయండి

మండల ప్రత్యేకాధికారి సుదర్శన దొర

విశాలాంధ్ర-శృంగవరపుకోట : నెలరోజుల పాటు కొనసాగనున్న 'జగనన్న సురక్ష పథకం' ద్వారా ప్రజల సమస్యలకు సంబంధించి ఎంపీడీఓ, తహశీల్దార్ ఆధ్వర్యంలో సచివాలయాల పరిధిలో క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని, ఈ క్యాంపుల్లో ప్రభుత్వ పథకాలు లేదా ఏదైనా పత్రాలు, సర్టిఫికెట్లకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే అటువంటి వారిని వెంటనే గుర్తించి సచివాలయాల వద్దకు తీసుకువచ్చి వారికి కావాల్సిన సర్టిఫికెట్లు, డాక్యుమెంట్లు, పథకాల అర్హతలకు సంబంధించి ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంటుందని మండల ప్రత్యేకాధికారి సుదర్శన దొర సూచించారు. ఎస్.కోట ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ కార్యదర్శులు, వీఆర్వోలతో జగనన్న సురక్ష పథకం అమలుపై ప్రత్యేక సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి మాట్లాడుతూ ఈ పథకాన్ని జూలై 1 నుంచి నెలరోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తారన్నారు. జగనన్న సురక్షలో భాగంగా వివిధ పథకాల కింద అర్హులుగా గుర్తించిన వారిని ఆగస్టు 1న ప్రకటించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ పథకానికి సంబంధించి జూన్ 24 నుంచి వాలంటీర్లు ద్వారా ఇంటింటి ప్రచారం నిర్వహించాలన్నారు.

ఇంటింటి కి వెళ్లి సమస్యల నమోదు

జూలై 1 నుంచి సచివాలయాల పరిధిలో మండల స్థాయిలో క్యాంపులు నిర్వహించే ముందు జూన్ 24 నుంచి సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు ప్రతి ఇంటికి వెళ్ళి విధేయత, మర్యాదతో ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. కేస్ట్, భూముల మ్యుటేషన్లు, కొత్తగా జరిగిన వివాహ సర్టిఫికేట్ల జారీకి సంబంధించి కూడా ఏవైనా సమస్యలు ఉంటే తెలుసుకొని వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. వీరికి జూలై 1 నుంచి క్యాంపుల ద్వారా ఆయా సచివాలయాల పరిధిలో వెంటనే సర్టిఫికేట్లు జారీ చేయడం జరుగుతుంది. ఏమైనా పథకాలకు సంబంధించి సమస్యలు ఉన్నా పరిష్కరించడం జరుగుతుందని మండల ప్రత్యేకాధికారి సుదర్శన దొర వివరించారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, ఎంపీడీఓ శేషుబాబు, తహశీల్దార్ డి.శ్రీనివాసరావు, పలు శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

టాపర్లుగా నిలిచిన తాటిపూడి గురుకుల కళాశాల విద్యార్థినిలకు నగదు పురస్కారాలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఇంటర్ పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన తాటిపూడి గురుకుల జూనియర్ బాలికల కళాశాల విద్యార్థినిలు భవానీ, సాయి సుజాత, సాయి ప్రసన్నలకు రూ.50వేల చొప్పున నగదు పురస్కారాలను మంత్రి బొత్స సత్యనారాయణ అందజేశారని ప్రిన్సిపాల్ శారదాబాయ్ శనివారం తెలిపారు. టాపర్లుగా నిలిచి మంత్రి చేతుల మీదుగా నగదు బహుమతులు అందుకున్న విద్యార్థినిలను ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తోటి విద్యార్థులు అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం విద్యార్థులకు ఒక వరమని, ఇలాంటి. ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించటం వలన విద్యార్థుల్లో పోటీ తత్వం పెరుగుతుందని ప్రిన్సిపాల్ శారదాబాయ్ అన్నారు. మరింత బాగా విద్యార్థినిలు చదువుకుని తల్లి తండ్రులు మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, వచ్చే ఏడాది ఇలాంటి నగదు అవార్డులను మరింత మంది సాధించాలని కోరారు.

శిక్షణ అభ్యర్థులకు అండగా ఉంటాం

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: అగ్నివీర్ నియామ కాలకు సంబంధించి ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ పొందు తున్న అభ్యర్థులకు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటామని ఏపీ శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. అభ్యర్థులకు అన్ని సౌకర్యాలూ కల్పిస్తున్నామని, శిక్షణపైనే దృష్టి సారించి కొలువులు సాధించాలని సూచించారు. యవజన సర్వీసుల శాఖ, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వ ర్యంలో అగ్నివీర్ నియామకాలకు సంబంధించి ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు శనివారం తన నివాసం వద్ద బూట్లు, సాక్సులు, టీషర్టులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణకు కావాల్సిన అన్ని సౌకర్యాలనూ సమకూర్చేం దుకు తనతోపాటు, జిల్లా పరిషత్తు ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఏ అవసరం వచ్చినా నిరభ్యంతరంగా తమను సంప్రదించవచ్చని తెలిపారు. సెట్విజ్ ముఖ్య కార్యనిర్వ హణాధికారి బి.రామగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమంపైఅవగాహన

విశాలాంధ్ర-సీతానగరం: ఈనెల 24న రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతష్ఠాత్మకంగా ప్రారంభం చేస్తున జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఎంపిడిఓ ప్రసాద్, తహశీల్దార్ ఎన్వీ రమణలు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మండల పరిషత్తు సమావేశ మందిరంలోజగనన్న సురక్ష కార్యక్రమ నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయాల వెల్ఫేర్, డిజిటల్ సహాయకులకు శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. జిల్లాలో 24నుండి నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు వీలైనంత ఎక్కువ సర్వీసులు అందించాలన్నారు. సచివాలయంసిబ్బంది, వాలంటీర్లు ప్రతీ ఇంటికితిరిగి వారిసమస్యలను తెలుసుకోవాలని, సమస్యలను సంబంధిత పోర్టలునందు నమోదు చేయాలని, వాటిపై విచారణ నిర్వహించి, గ్రామంలో పర్యటించే మండలటీం ద్వారా సదరుసమస్యలకు పరిష్కారం చూపాలని తెలిపారు. ఈకార్యక్రమంలోనే ప్రజలకు అవసరమైన కుల, ఆదాయ ధృవపత్రాలు, జనన, మరణ ధృవపత్రాలు, ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్స్, వివాహ సర్టఫికెట్స్, మ్యుటేషన్లు తదితర సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్టిఫికెట్స్ జారీ, మ్యుటేషన్లు చేయునపుడు నిబంధనలు పాటించాలని తెలిపారు.మండలములో రెండు మండలటీంలను ఉంటాయని చెప్పారు. ఒకటీం తహశీల్దారు ఆధ్వర్యంలో ఉంటుందని, మరొక టీం ఎంపిడిఓ ఆధ్వర్యంలో ఉంటుందని, లబ్ధిదారులకు ఇచ్చే దృవీకరణ పత్రాల జారీలో కమిటీలు విచారణ అనంతరం మండల టీంచే సర్టిఫికెట్స్ ఇస్తామని చెప్పారు.

జూలై 1నుంచి 'జగనన్న సురక్షా ఇంటింటి సమస్యలు

విశాలాంధ్ర-వంగర: రాష్ట్రంలో జూలై 1నుండి జగనన్న సురక్షా, ఇంటింటి సమస్యలు, పథకాలు గ్రామాల్లో ఉన్న అన్ని ఇళ్ల వారికి అమలు కానుందన్నదానిపై అధికారుల బృందం గ్రామాల్లోకి వెళ్ళనున్నట్లు మండల అధికారులు వి.శ్రీనివాసరావు, తఃశీల్దార్ ఐజాక్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. మండల అభివృద్ధి అధికారి వి.శ్రీనివాసరావు, తహశీల్దార్ ఐజాక్ అధ్యక్షతన అన్నిశాఖల అధికారులు, 19 గ్రామ సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. జగనన్నకు చెబుదాం'కి అనుబంధంగా నెల రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహణ జరుగుతుందని, అంతా సిబ్బంది, సచివాలయ స్టాఫ్ ఈ సురక్ష కార్యక్ర మంలో పాల్గొన వలసిందని వారు సిబ్బందికి అదేశాలు జారీచేశారు. ప్రజలకు ఉన్నటువంటి, కొంతమంది కి మిగిలి ఉన్న సమస్యలను గుర్తించేందుకు ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ మన్నారు. మిగిలిన అర్హులు, సమస్యలను గుర్తించేందుకు ప్రతి ఇల్లూ జల్లెడ పట్టేందుకు ప్రతిగడప కూ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజాప్రతిని ధులు, గృహ సారథుల బృందాలు వెళ్లనున్నాయన్నారు. ప్రజలకు కావల్సిన వివిధ రకాల సర్టిఫికెట్లు, ప్రభుత్వ పథకాలకు సంబంధించి, అర్హులైన ప్రభుత్వ పథకాలు అందని వారిని గుర్తించనున్నట్లు అందులో తెలిపారు. పథకాలు, మరే ఇతర సంక్షేమ పథకాలు,కార్డులు,తదితర అన్నింటి పై బృందాలు ఆరా తీయనున్నామన్నారు.. నిర్దేశిత తేదీల్లో సచివాలయాలకు మండల, మునిసిపల్ అధికారులు అదే రోజు సర్టిఫికెట్లు మంజూరు చేయనున్నారన్నారు.

మండల అధికారులతో కార్యదర్శులతో సమీక్ష

విశాలాంధ్ర-తెర్లాం: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అందరు మండల అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులతో సమీక్షను నిర్వహించిన మండల ప్రత్యేకాధికారి. ఈ సందర్భంగా చెత్తనుండి సంపద కేంద్రాల నిర్మాణాలు, షెడ్యూల్ కులాల వారికి శతశాతం ఉపాధి పనిదినాల కల్పన, సగటు వేతనం, నాడు-నేడు, సచివాలయం భవన నిర్మాణాలు, విత్తనాల పంపిణీ, జలజీవన్ మిషన్, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సమీక్షను నిర్వహించడం జరిగింది.

ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-2024 విద్యా సంవత్సరం ప్రథమ డిగ్రీ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైందని, డిగ్రీలో చేరవలసిన విద్యార్థులు నేరుగా కళాశాలకు తమ ధ్రువపత్రాలతో హాజరైతే ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కూడా కాలేజీలోనే చేయడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్. కేశవరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల లో అన్ని రకాల సౌకర్యాలు, మంచి బోధన సిబ్బంది ఉన్నందున ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఉత్తమ విద్యను పొందాలని సూచించారు. ఈ కళాశాలల బి.ఎ-పొలిటికల్ సైన్స్, బీకాం జనరల్ కామర్స్, బీఎస్సీలో కెమిస్ట్రీ అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ కేశవరావు వివరించారు.

ప్రాథమిక పాఠశాలను ప్రారంభించిన మంత్రి బొత్స, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరం లోని 23వ డివిజన్ అగ్నిమాపక కేంద్రం సమీపంలో ఉన్న కోలగట్ల లక్ష్మి సన్యాసిరాజు హయగ్రీవ ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభించారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. యస్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొని ప్రారంభోత్సవం చేసారు. పాఠశాల ప్రారంభోత్సవం అనంతరం విద్యాశాఖామాత్యులు బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ 23వ డివిజన్లో 30 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులతో హయగ్రీవ పాఠశాల ఉండేదని, అయితే 2019 - 20 సంవత్సరం కల్లా పాఠశాల శిథిలావస్థకు చేరడంతో సమీపంలో ఉన్న కృష్ణా ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులను, ఉపాధ్యాయులను తరలించడం జరిగిందన్నారు. విషయాన్ని గమనించిన కోలగట్ల కృష్ణారావు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి వారి యొక్క తల్లిదండ్రులైన కీర్తిశేషులు కోలగట్ల సన్యాసిరాజు, లక్ష్మీల జ్ఞాపకార్థం 25 లక్షల రూపాయలను వెచ్చించి పాఠశాలను నిర్మించారని అన్నారు. కౌన్సిల్ తీర్మానం అనంతరం కోలగట్ల లక్ష్మి సన్యాసిరాజు హయగ్రీవ ప్రాథమిక పాఠశాలగా నామకరణం చేయడమైనదని వెల్లడించారు. మరలా ఇక్కడ నుండే పాఠశాల కార్యకలాపాలు సాగనున్నాయని చెప్పారు. నాలుగ తరగతి గదులను నిర్మించి పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దినందుకు కోలగట్ల కృష్ణారావు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీ రాముల నాయుడు, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ముచ్చు లయా యాదవ్, తహసిల్దార్ కోరాడ శ్రీనివాసరావు, పాఠశాల పునర్నిర్మాణ దాతలు కోలగట్ల కృష్ణారావు, ప్రముఖ న్యాయవాది కోలగట్ల తమన్న శెట్టి, ఏఎంసీ చైర్మన్ శశి భార్గవి, ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేష్, వైసిపి నగర అధ్యక్షుడు ఆసపు వేణు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ఎంఈఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రెండోవిడత డిగ్రీకళాశాల అధ్యాపకుల శిక్షణ

విశాలాంధ్ర -పార్వతీపురం: పార్వతీపురంలోని శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీకళాశాలలో సోమవారం(జూన్ 12 నుండి)నుండి ప్రారంభమైన రెండో బ్యాచ్ శిక్షణ శనివారంతో ముగిసినట్టు (నోడల్ కళాశాల) శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎస్ ఆర్ సి ప్రిన్సిపాల్ డాక్టరు చింతల చలపతిరావు తెలిపారు.పార్వతీపురంమన్యంజిల్లాలోని, విజయనగరంజిల్లాలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు ఆంగ్లభాష పరిజ్ఞాననైపుణ్యతపై, ఇంగ్లీష్ స్కిల్స్ పెంపొందించేందుకు రాష్ట్రవిద్యాశాఖ కమిషనర్ పోల భాస్కర్ అదేశాలు మేరకు ఈప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. రాష్ట్ర స్థాయిలో 18నోడల్ కేంద్రాల్లో శిక్షణ తరగతులు జరుగుతున్నాయని చలపతిరావు తెలిపారు.రాష్ట్రకళాశాల విద్యా కమిషనర్ డాక్టర్ పోల భాస్కర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులందరికీ ఆంగ్లంలో బోధనా నైపణ్యతపెంచేందుకు, ఇంగ్లీష్ స్కిల్స్ అధ్యాపకులలోపెంచేందుకు, వారికి ఆంగ్లంలో ప్రావీణ్యతను పెంచడానికి ఈ శిక్షణతరగతులను ఏర్పాటుచేశారని తెలిపారు. ఇంగ్లీష్, తెలుగు, సంస్కృతం సబ్జెక్టులకు తప్పించి మిగిలిన సబ్జెక్టులను బోధించే అధ్యాపకులంతా తప్పనిసరిగా శిక్షణతరగతులకు హాజరు కావాలని తెలిపారు. మొదటివిడతగా రెండు జిల్లాలోని తొమ్మిది ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు చెందిన అధ్యాపకులు 49మందిఅధ్యాపకులు శిక్షణఇవ్వగా, నేడు రెండో విడతగా మరో 47మంది అధ్యాపకులకు రెండో విడతగా ఈశిక్షణ తరగతులను అందజేశామని చెప్పారు. కో-ఆర్డినేటరుగా కళాశాల ఆంగ్ల ఉపన్యాసకురాలు బి. రి వ్యవహరించారని చెప్పారు. ఆన్లైన్ లోను, ఆఫ్‌లైన్ లోను శిక్షణతరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. కమిషనర్ పోల భాస్కర్ అదేశాలు మేరకునోడల్ రిసోర్స్ కేంద్రాల్లోని ర్వహిస్తున్న ఈశిక్షణ తరగతులు రానున్న రోజుల్లో బోధనకు ఎంతో ఉపయోగకరంగా ఉపయోగ పడుతుందని పలువురు అధ్యాపకులు, కో- ఆర్డినేటర్లు వెల్లడించారు. ఇటువంటి శిక్షణ తరగతులు వల్ల బోధనలో స్కిల్స్ తెలియడమేగాక ఎన్నో సందేహాలు నివృత్తి అయ్యేందుకు ఉపయోగ పడుతుందన్నారు. వారంతా కమిషనర్ పోల భాస్కర్ కు అభినందనలు తెలిపారు. రెండు జిల్లాలోని అధ్యాపకులకు శిక్షణ తరగతులు ఏర్పాటుచేసిన నోడల్ కళాశాల అయిన శ్రీవెంక టేశ్వర ప్రభుత్వ డిగ్రీకళాశాలకేంద్రంలో శిక్షణకు సరిపడే మౌలిక సదుపాయాలు కల్పనపట్ల అధ్యాపకులు పూర్తి సంతృప్తి వ్యక్తంచేశారు. రెండు జిల్లాల్లో రెండు బ్యాచులతో శిక్షణ పూర్తిగా ముగిసిందని నోడల్ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

మహిళా పోలీస్ కు అభినందన

విశాలాంధ్ర -భోగాపురం: చాకివలస, రావివలస గ్రామాలకు మహిళా పోలీస్ గా పనిచేస్తున్న రీనా పౌలు ను విశాఖపట్నం సిటీ కమిషనర్ అభినందించారు. మంగళ వారం తగరపువలస దగ్గర జరిగిన హత్య కేసులో వెంటనే స్పందించి చనిపోయిన వ్యక్తిని గుర్తించి అదే విధంగా కేసు దర్యాప్తులోను, కేసును ఛేదనలోను భీమిలి పోలీసులకు ఎంతగానో సహకరించిన మహిళా పోలీస్ రీనా పౌలును విశాఖపట్నం సిటీ కమిషనర్ అభినందిస్తూ మోమెంటో, క్యాష్ రివార్డుతో పాటు 5000 కేస్ రివార్డ్ కూడా ఇచ్చి సత్కరించారు. అలాగే భోగాపురం సి ఐ విజయనాథ్, ఎస్ ఐ కృష్ణ మూర్తి, సిబ్బంది మహిళా పోలీస్ రీనా పౌలు ను అభినందించారు.

లోకం మాధవి ఆధ్వర్యంలో రక్తదానం

విశాలాంధ్ర-భోగాపురం : ప్రపంచ రక్త దినోత్సవం లో భాగంగా జనసేననెల్లిమర్ల నియోజక వర్గ ఇంచార్జి లోకం మాదవి రక్తదానం చేసారు. ఆమె ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ సహకారంతో శనివారం రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు . మిరకిల్ సంస్థ సిబ్బంది, విద్యార్థులు, దాతలు ముందుకు వచ్చి సుమారుగా 100 యూనిట్లు రక్తం దానం చేసారు. ఈ సందర్భంగా లోకం మాధవి మాట్లాడుతూ ప్రస్తుతం సమయానికి రక్తం అందకపోవడం వల్ల చాలామంది చనిపోతున్నారని, రక్త దానం చేయడం ప్రాణదానంతో సమానం కాబట్టి అపోహలు మాని ఇలాంటి కార్యక్రమంలో విధిగా అందరు పాలు పంచుకోవాలన్నారు. అనంతరం రక్త దానం చేసిన వారిని అభినందించారు. రోటరీ క్లబ్ సంస్థ వారు రక్త దాతలకు అభినందన పత్రాలను అందచేశారు.

జగనన్న సురక్ష కార్యక్రమం పై అవగాహన

విశాలాంధ్ర-తెర్లాం: మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి, ఎంపీడీఓ, తహసీల్దార్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సభాధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం జగనన్న సురక్ష అనే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా తేదీ 01.07.2023 నుండి నిర్వహిస్తోందని ఈ కార్యక్రమం మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 4-వారాల వ్యవధిలో గ్రామ సచివాలయం మరియు వార్డు సెక్రటేరియట్ (జీఎస్ డబ్ల్యూ ఎస్) పరిధిలో 9 సేవలు మరియు వాటికి వచ్చిన పత్రాలను పరిష్కరించడానికి రూపొందించబడినదని దాని ద్వారా పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించడం మరియు కీలకమైన సమస్యలను సత్వర పరిష్కారాన్ని సులభతరం చేసే లక్ష్యంతో, పౌరుల సంతృప్తిని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందని తెలియజేస్తూ, దానిని ప్రతీ సచివాలయం పరిధిలో ప్రతి పౌరుడు మరియు ప్రతి ఇంటిని మరియు వ్యక్తిని వాలంటీర్ ద్వారా కవర్ చేసి ప్రధానంగా అవసరతలు గల ఇంటిగ్రేటెడ్ ధ్రువపత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, జనన ధృవీ కరణ పత్రం, మరణ ధృవీకరణ పత్రం, వివాహ ధ్రువీకరణ పత్రం, లావాదేవీలు మరియు సవరణల కోసం ఉత్పరివర్తనలు, కుటుంబ సభ్యుల సర్టిఫికేట్, ఆధార్ కార్డ్‌లో మొబైల్ నంబర్ అప్‌డేట్, క్రాప్ కల్టివేటర్ రైట్స్ కార్డ్ (సీసీఆర్ సీ) వాటిని ప్రజలందరికి చేరువ చేయడానికి సచివాలయంలో ఒక స్థానాన్ని గుర్తింపు చేసి నాలుగు డెస్కలను ఏర్పాటుచేసి సేవలను అందించాలని రిజిస్ట్రేషన్ డెస్క్-డిజిటల్ అసిస్టెంట్, వెరిఫికేషన్ డెస్క్ - ఇంజనీరింగ్ మరియు అగ్రికల్చర్, సర్వీస్ రిక్వెస్ట్ డెస్క్-ఇంజనీరింగ్ మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్, జేకేసీ డెస్క్-వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీసు జనాలను నియంత్రణ కొరకు, పశుసంవర్ధక అసిస్టెంట్ లబ్ధిదారునికి కావలసిన అవసరతలు తీర్చుటకొరకు మరియు మొత్తం ఈ వ్యవస్థని పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ రెవెన్యూ అధికారి పర్యవేక్షణ చేయాలని సూచనలు జారీచేయడం జరిగింది.

గ్రామసభలు సక్రమంగా నిర్వహించాలి

సామాజిక కార్యకర్త దొడ్డి సూర్యారావు వినతికి స్పందించిన ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : వచ్చే నెల 1వ తేదీ నుంచి అభివృద్ధి, ప్రణాళిక అనే అజెండాతో రాజ్యాంగబద్ధ 2వ గ్రామసభలను రాష్ట్ర వ్యాప్తంగా సక్రమంగా నిర్వహించేలా అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయాలని సామాజిక కార్యకర్త దొడ్డి సూర్యారావు చరవాణిలో చేసిన వినతికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు స్పందించారని సూర్యారావు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇదే విషయమై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శికి తగు ఆదేశాలు జారీ చేసి గ్రామసభలు సక్రమంగా నిర్వహించేలా చేస్తామని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని సూర్యారావు పేర్కొన్నారు.

జగనన్న ఆణిముత్యాలకు నగదు బహుకరణ

విశాలాంధ్ర -తెర్లాం/ బాడంగి: బాడంగి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు హెచ్ఎం దత్తి సత్యన్నారాయణ ఆధ్వ ర్యంలో పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించిన జడ్పీటీసీ పి.రామారావు,ఎంపీటీసి డి.శ్రీనివాసరావు.ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఫలితాలను మెరుగుపరిచి విద్యార్థులను ప్రపంచ పౌరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆణిముత్యాలు అనే మహత్తర కార్యక్రమానికి నాంది పలికిందని గ్రామ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా 3వేల రూపాయలు ఆర్. హర్షవర్ధన్,ద్వితీయ బహుమతిగా 2వేల రూపాయలు పి.హిరణ్మయి,తృతీయ బహుమతిగా 1వేయి చొప్పున సుధీర్,పవన్ సంయుక్తంగా నగదు మెడల్, ప్రశంసా పత్రం అందజేయడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రమేష్, కె.ఈశ్వరరావు, రామారావు, త్రినాథ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసానికి విద్యార్థి దశ కీలకం

కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మనిషి వ్యక్తిత్వ వికాసానికి, సమాజ అభివృద్ధికి విద్యార్థి దశ కీలకమని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. శనివారం సి-కన్వెన్షను వేదిక నందు ఏర్పాటు చేసిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమానికి జిల్లా కలెక్టరు ముఖ్య అతిధిగా విచ్చేసారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు పాఠశాల, నియోజకవర్గం, జిల్లా,రాష్ట్ర స్థాయిలో విద్యార్థులను సన్మానిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర స్థాయి సన్మానానికి జిల్లా నుండి కర్రి షర్మిల, పాలక గురునాథ్, ఆరిక నందిని ఎంపికయ్యారని వారిని ఈ నెల 25వ తేదీన ముఖ్యమంత్రి వారి చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం జరుగుతుందన్నారు. విజయంలో కృషి చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. ప్రభుత్వం విద్యకు అదిక ప్రాధాన్యమిస్తున్నదని నాడు- నేడు కార్యక్రమంద్వారా మొదటివిడతలో 145 కోట్లరూపాయలను మౌళిక సదుపాయాల కొరకు ఖర్చుచేయడంజరిగిందని, అమ్మఒడి పథకం, పౌష్టికాహార పంపిణీ, విద్యాకానుక, టేబ్ లు పంపిణీ వంటి పథకాలను విద్యాప్రమాణాలు పెంచుటకు ప్రభుత్వం అమలు చేస్తున్నదని, ఈ సంవత్సరాంతానికి ప్రతి పాఠశాలలో డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.శాసన సభ్యులు అలజంగి జోగారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కృషిచేస్తున్నారని, విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పదవతరగతిలో ఉత్తీర్ణత శాతంలో మొదటి స్థానం సాధించుటకు సరైన ప్రణాళిక, ఆదేశాలు అందజేసిన జిల్లాకలెక్టరుకు అభినందనలు తెలిపారు. నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలలో మౌళిక సదుపాయాలు కల్పిన, విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా పౌష్టికాహార పంపిణీ, జాతీయ ఐక్యత పొంపొందించేలా అందరికీ ఏకరూప దుస్తులు, విద్యార్థులను ప్రోత్సహించేలా ఉపకారవేతనాలు అందిస్తున్నారని తెలిపారు.శాసనమండలి సభ్యులు పాలకపాటి రఘువర్మ మాట్లాడుతూ మన్యం వెనుకబడిన జిల్లా కాదని మకుటంలేని జిల్లాగా నిరూపించుకొందని, భవిష్యత్తులో కూడా ఇదే స్పూర్తి కొనసాగించాలని కోరారు. ఈ విజయసాధనలో కష్టపడిపనిచేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులకు చక్కని చదువు చెప్పేందుకు కృషిచేస్తుంటారన్నారు.జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జూనియర్ కళాశాల, హైస్కూలు విద్యార్థులను, ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఒకేషనల్ విద్యాశాఖాధికారి మంజులవీణ, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు వి. సూర్యనారాయణ ప్రసంగించి విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల వ్యాపారం చేస్తున్న ఎస్.కోట నారాయణ స్కూలుపై చర్యలు తీసుకోవాలి

- పాఠశాల యాజమాన్యానికి కొమ్ముకాస్తున్న ఎంఈఓ తీరుపై ఎస్ఎఫ్ఐ ఆగ్రహం

- ఎంఈఓపై చర్యలకు డిమాండ్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాల అమ్మకాన్ని నిరసిస్తూ ఎస్.కోట నారాయణ స్కూల్ పేరుతో గొడౌన్లో బుక్స్ అమ్మకాన్ని ఎస్.ఎఫ్.ఐ నాయకులు శనివారం అడ్డుకుని, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ మండల కార్యదర్శి కొర్రా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా శృంగవరపుకోట మండల కేంద్రంలో రిజిస్ట్రేషన్ లేకుండా నడుపుతున్న నారాయణ అలియాస్ కేంబ్రిడ్జి పాఠశాల వాళ్లు స్కూల్ పేరుతో ఒక ఇంట్లో బహిరంగంగా పుస్తకాలు అమ్మకం చేస్తున్నారు. వీటిని అడ్డుకుని నిరసన తెలిపి వీటిపై చర్యలు తీసుకోండి, పుస్తకాల రూముని సీజ్ చేయండని శృంగవరపుకోట మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణను అడిగితే యాజమాన్యంతో కుమ్మక్కై మాకేంటి సంబంధం, అది మా పని కాదని భాద్యత విడమరచి పనిచేస్తున్నారని మండిపడ్డారు. ఇలా విద్యార్థులకు న్యాయం చెయ్యాల్సిన ప్రభుత్వ అధికారులే భాద్యతారాహిత్యంగా ఉంటే పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు ఎలా ప్రభుత్వ విద్య అందుతుందని ప్రశ్నించారు. ఎలా ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే భాద్యతారాహిత్యంగా వ్యవహరించిన శృంగవరపుకోట మండల విద్యాశాఖాధికారి పెంట సత్యనారాయణపై చర్యలు తీసుకుని విద్యాహక్కు చట్టాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. సామాన్య విద్యార్థులకు న్యాయం జరిగేలా జిల్లా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షాన జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులని ఐక్యం చేసి పోరాటం చేస్తామని, దీనికి జిల్లా యంత్రాంగమే భాద్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు హర్ష తదితరులు పాల్గొన్నారు.

ముంబయిలో ముగిసిన జాతీయస్థాయి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సదస్సు

- పాల్గొన్న ఎమ్మెల్సీలు రఘురాజు, సురేష్ బాబు, బొబ్బిలి ఎమ్మెల్యే సంబంగి

విశాలాంధ్ర- శృంగవరపుకోట: ముంబయిలో గల జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో మాజీ లోక్ సభ స్పీకర్లు సుమిత్రా మహాజన్, డా.మీరా కుమార్, మనోహర్ జోషి, శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో జరుగుతున్న మొట్టమొదటి జాతీయస్థాయి ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీల సదస్సు శనివారం ముగిసింది. ముగింపు సదస్సుకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘురాజు విశాలాంధ్ర ప్రతినిధితో ఫోన్లో మాట్లాడుతూ.. ఈనెల 15వ తేదీ నుండి మూడు రోజులపాటు జరిగిన ఈ సదస్సులో దేశంలోని పలు రాష్ట్రాలనుండి 1780మంది శాసనసభ, శాసనమండలి సభ్యులు, 30 మంది అసెంబ్లీ స్పీకర్లు, శాసనమండలి చైర్మన్లు, వివిధ రాష్ట్రాలకు చెందిన 87 మంది రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారని తెలిపారు. సదస్సుకు హాజరైన మాజీ లోక్ సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ ను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మర్యాద పూర్వకముగా కలిసారు. దేశంలో మొదటిసారి వేల మంది శాసనసభ సభ్యులు %ఒ% శాసనమండలి సభ్యులు, అసెంబ్లీ స్పీకర్లు, శాసనమండలి చైర్మన్లు, వివిధ రాష్ట్ర మంత్రులతో జరిగిన ఈ సదస్సు నిర్వాహకులు రాహుల్ కరార్ ను కూడా ఎమ్మెల్సీ రఘురాజు కలిశారు.

నియోజకవర్గ అభివృద్ధి, మెలకువలపై చర్చ..

పని - జీవితముల సంతులనం తద్వారా విజయ సాధన, నియోజక అభివృద్ధి సాధనకు మెళకు వలు, మార్గాలు, నియోజకవర్గములో మంచి గుర్తింపు సాధించడానికి అనుసరించాల్సిన పద్ధతులు, ప్రజలు ఆశించే స్థాయిలో శాసన సభ్యునిగా రాణించడం, ప్రభుత్వ అధికారులకు సహకరించటం మొదలగు అంశాలపై చర్చించారు. తదనంతరం పలు రాజకీయ పార్టీలకు చెందిన శాసనసభ & శాసనమండలి సభ్యులతో జరిగిన భారతదేశ 100వ స్వాతంత్ర్యదినోత్సవ సంవత్సరం 2047 నాటికి సాధించవలసిన పౌరుల, న్యాయ ప్రగతి మొదలగు అంశాలపై జరిగిన రౌండ్‌టేబుల్ చర్చలో ఎమ్మెల్సీ రఘురాజు పాల్గొన్నారు. కాగా సదస్సులో విజయనగరం జిల్లానుండి ఎమ్మెల్సీ వి.వి.వి.సూర్య నారాయణరాజు (సురేష్ బాబు), బొబ్బిలి శాసనసభ సభ్యులు శంబంగి వేంకట చినప్పల నాయుడు కూడా పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా ?

ఎంపీపీ బద్నాను ప్రమీల సవాల్

విశాలాంధ్ర-పాచిపెంట : ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో ఎంత అభివృద్ధి చేసిందో చర్చకు సిద్ధమా అంటూ పాచిపెంట మండల అధ్యక్షురాలు బి. ప్రమీల సవాల్ విసిరారు. ఎంపీపీ కార్యాలయంలో శనివారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. శుక్రవారం సమీపంలో తెలుగుదేశం ప్రభుత్వం సమావేశంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుమ్మడి సంధ్యారాణి వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైసీపీ ప్రభుత్వం పై బురద జల్లడం సరికాదని ఆమె అన్నారు. అభివృద్ధి ఎంత జరిగిందో పచ్చకాళ్ళతో కాకుండా తమ కళ్ళతో చూడాలని ఆమె అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎంత అభివృద్ధి జరిగింది వైసిపి ప్రభుత్వం లో ఎంత అభివృద్ధి జరిగిందో బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ సవాలు విసిరారు 100% హామీలలో 99% నెరవేర్చి దేశంలోనే ఉత్తమ ముఖ్యమంత్రిగా కీర్తిని గడించిన జగన్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం సరికాదని ఆయన అన్నారు పాచి పెంట మండల గిరిజనులు తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని ఆమె అనడం సరి కాదని అన్నారు గిరిజనుల గుండెలలో జగన్ ప్రభుత్వ పథకాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు పీడిక రాజన్న దొర చెరగని ముద్ర వేసుకున్నారని ఆమె అన్నారు ఆయన బాటలోనే ఈ ప్రాంత గిరిజనులంతా నడుస్తారని ఆమె అన్నారు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎవరని ప్రశ్నించారు తానంటే తానని చెప్పుకొని తిరగడం ఆశస్పదంగా ఉందని ఆమె అన్నారు ఇల్లు చక్కబెట్టి ఇతర పార్టీలపై విమర్శలు చేయాలని హితవు పలికారు పార్టీ కార్యక్రమాలకు వ్యతిరేకంగా ఉన్న వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం చేతకాని తెలుగుదేశం నాయకురాలు గుమ్మడి సంధ్యారాణి వైసిపి ప్రభుత్వంతో విమర్శలు చేయుట ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సాలూరు అసెంబ్లీ టికెట్లు జనసేన పార్టీకి కేటా ఇస్తారని సమాచారం రావడంతో తెలుగుదేశం పార్టీ పట్టు కోల్పోయిందని అన్నారు. శుక్రవారం జరిగిన తెలుగుదేశం పార్టీ మండల సమావేశానికి కనీసం 30 మంది కూడా రాని పరిస్థితి ఉందని ఆమె విమర్శలు చేశారు వైసీపీ పార్టీపై ప్రభుత్వంపై విమర్శలు మాని బహిరంగ చర్చ కు సిద్ధమా అంటూ మరోసారి సవాల్ విసిరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్యాల నాయుడు వైస్ ఎంపీపీ ధనంజయ్ వైసిపి జిల్లా కార్యదర్శి వీరం నాయుడు మాజీ వైస్ ఎంపీపీ గౌరీశ్వరరావు ఎంపీటీసీ సభ్యులు దండి ఏడుకొండలరావు పద్మాపురం సర్పంచ్ తో పాటు పాలూరు వైసిపి నాయకులు పాల్గొన్నారు

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నగర డిప్యూటీ మేయర్ ముచ్చులయ యాదవ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నగర డిప్యూటీ మేయర్ ముచ్చులయ యాదవ్, జోనల్ ఇన్చార్జిలు బొద్దాన అప్పారావు, ఎం. బాలబ్రహ్మారెడ్డి అన్నారు. నగరంలోని 33వ డివిజన్ పరిధి బాలాజీనగర్ ముచ్చువాని చెరువుగట్టు నుంచి శనివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, లయ యాదవ్ లు గడపగడపకూ వెళ్లి ప్రభుత్వ పాలనతీరును వివరించారు. ఆయా కుటుంబాలు పొందిన సంక్షేమ పథకాలను తెలుసుకుంటూ, స్థానికంగా ఉన్న సమస్యలను ఆరా తీశారు. ప్రతి సమస్యకూ నిర్దిష్ట గడువులోగా పరిష్కరిస్తామని హామీ ఇస్తూ.. వెనువెంటనే సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు కచ్చితంగా అందుతాయని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో డిప్యూటీ మేయర్ ముచ్చు లయ యాదవ్, జోనల్ ఇన్చార్జిలు బొద్దాన అప్పారావు, ఎం. బాలబ్రహ్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు అమలు తీరును తెలుసుకోవడమే కాక.. స్థానిక సమస్యలను కూడా విని వెంటనే పరిష్కరిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తుంటే.. స్థానికం గా డిప్యూటీ స్పీకర్, నియోజకవర్గ శాసనసభ్యులు కోలగట్ల మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నారని తెలిపారు. నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ.. వారి కష్టసుఖాల్లో భాగమవుతున్న కోలగట్లకు ప్రజలంతా మరోమారు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్‌పర్సన్ నడిపేన శశిభార్గవి, కార్పొరేటర్ జీవీ రంగారావు, డివిజన్ నాయకులు, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు తగ్గించాలి...

విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో జనసేన నాయకులు

విశాలాంధ్ర-బెలగాం : విద్యుత్ చార్జీలు తగ్గించాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. శనివారం పార్వతీపురం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ ను ఆ పార్టీ జిల్లా నాయకులు కలసి విద్యుత్ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల కరెంటు బిల్లులు ముందుకంటే మూడింతలు అధికంగా వచ్చాయని పలువురు తమ పార్టీ దృష్టికి తీసుకువచ్చారన్నారు. కరెంటు చార్జీలు మోత చూస్తే బిల్లులు షాక్ కొడుతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారన్నారు. సర్దుబాటు చార్జీలు, ట్రూ అప్ చార్జీలు తదితర చార్జీల పేరుతో ప్రజలపై భారం వేయడం సరికాదన్నారు. మూడింతలు పెరిగిన విద్యుత్ బిల్లులతో కుటుంబాలపై ఆర్థిక భారం పడిందని, తక్షణమే వాటిని తగ్గించాలన్నారు. డిస్కం లకు ప్రభుత్వం చెల్లించాల్సిన సబ్సిడీ మొత్తం చెల్లించకుండా ప్రజలపై వేయటం సరికాదన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ప్రతి ఏట విద్యుత్ ఛార్జీలు పెరిగాయని, అదనంగా ట్రూఅప్ ఛార్జీల పేరిట భారం వెరసి వినియోగదారుడి నడ్డివిరిచేలా విద్యుత్ సంస్థల నిర్ణయాలు ఉంటున్నాయని అన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థలు చేస్తున్న ప్రతిపాదనలను యధాతథంగా అమోదించడం మినహా ఎపి ఈఆర్సీ చేస్తోందేం లేదని, దీంతో నేరుగా డిస్కంలు చేస్తున్న అనవసర వ్యయాలూ, ప్రభుత్వ నిర్ణయాలు సగటు వినియోగదారుల నెత్తిపై పెను భారం అవుతున్నాయన్నారు. రాజకీ య కారణాలతో ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలు, హామీలన్నీ ప్రజల నెత్తిన గుదిబండలై కూర్చుంటున్నాయని, అంతలా జగన్ సర్కార్ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని, అలాగే పార్వతీపురం మన్యం జిల్లాలో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయకపోవడంతో ఎసిలు కూడా పనిచేయడం లేదని ప్రజలు వాపోతున్నారన్నారు. దీనికి స్పందించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ ప్రజా సహకారం ఉండి ఇంటికి కావలసిన లోడుకు తగ్గట్టు దరఖాస్తు చేస్తే వినియోగానికి సరిపడా విద్యుత్తు పంపిణీ చేయగలమన్నారు. అనంతరం జనసేన నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డి కరుణ, వంగల దాలినాయుడు, అన్నాబత్తుల దుర్గాప్రసాద్, రౌతు బాలాజీ, జనసేనపార్టీ సీతానగరం మండల అధ్యక్షులు పాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి మండలం, చీపురపల్లి పట్టణం సచివాలయం 2 పరిధి కొత్త అగ్రహారం, రిక్షా కాలనిలో గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న చీపురుపల్లి మండల సీనియర్ నాయకులు ఎంపీపీ ఇప్పిలి అనంతం, చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు జడ్పీటీసీ వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, యువనాయకులు బెల్లాన వంశీకృష్ణ, వైస్సార్సీపీ పాలనలో సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి అందుతున్నాయని ఏ గడపకు వెళ్లిన ప్రజలు ఉత్సాహంతో ఉన్నారని, చీపురుపల్లి మండల సీనియర్ నాయకులు ఎంపీపీ ఇప్పిలి అనంతం, చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, యువనాయకులు బెల్లాన వంశీకృష్ణ అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నెరవేర్చిన హామీలను ఇంటి ఇంటా వివరిస్తూ ప్రజల సమస్యలపై ఆరా తీశారు. పట్టణంలో తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో చీపురుపల్లి మండల పార్టీ సీనియర్ నాయకులు ఎంపీపీ ఇప్పిలి అనంతం, చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు జడ్పీటీసీ వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,యువ నాయకులు బెల్లాన వంశీకృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షులు పతివాడ రాజారావు, ఎంపీటీసీలు కోరుకొండ దాలయ్య, తదితర్లు పాల్గొన్నారు.

విశ్రాంత హెచ్ఎం కురమాన రాములు మాస్టారుకు శ్రద్ధాంజలి

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని చినభోగిలి గ్రామానికి చెందిన విశ్రాంతి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కురమాన రాములు మాస్టారు(80) శనివారం ఉదయం ఆకస్మికంగా మరణించారు. ఆయనమృతి వార్తను తెలుసుకున్న ఎమ్మెల్యే అలజింగి జోగారావు, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, గర్భాపు ఉదయభాను, చినభోగిలి సర్పంచ్ కురమాన రాధ శ్రీనివాసరావు, ఎంపిటిసి బుజ్జి,మాజీ ఎంపిటిసి వెంకట నాయుడు, మాజీ సర్పంచులు రాంబాబు,జగన్నాథం, ఉపసర్పంచ్ రమేష్ తదితరులు విచ్చేసి పూలమాలలు వేసి నివాళుర్పించారు.

యువకుడు అదృశ్యం

విశాలాంధ్ర-కురుపాం: స్థానిక మండల కేంద్రంలో గల దాసరి వీధికి చెందిన మతిస్థిమితం లేనటువంటి పోరెడ్డి ఈశ్వరరావు(ప్రభు) అనే 22 సంవత్సరాల యువకుడు గత వారం రోజులుగా కనిపించకపోవడంతో వారి కుటుంబ సభ్యులు చుట్టాలు బంధువులు ఇల్లు వద్ద వెతకగా కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేయగా ఎస్సై సిహెచ్ ప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ..

నేటి నుండి బేబీ నాయన జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బొబ్బిలి : టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బేబీనాయన జన్మదిన వేడుకలు సందర్భంగా ఈనెల 17 నుండి 24 వరకు జరుగు వారోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేయాలని పట్టణ టిడిపి అధ్యక్షులు శరత్ బాబు పిలుపునిచ్చారు.శనివారం శ్రీ వేణుగోపాలస్వామి కోవెలలో 108 కొబ్బరికాయలతో అభిషేకం చేశారు.18-న 31 వార్డులలో మొక్కలు నాటే కార్యక్రమం 19 న గవర్నమెంట్ హాస్పిటల్లో పండ్లు రొట్టెలు పంపిణీ, 20 నగవర్నమెంట్ స్కూల్లలో పుస్తకాల పంపిణీ, 21 నకోటలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు , 22 క్రికెట్ టోర్నమెంట్ బొబ్బిలి ప్రీమియర్ లీగ్), 23 న పట్టణ తెలుగుమహిళల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమములు, 24న గొల్లపల్లిలో పేదలకు చీరల పంపిణీ, పై కార్యక్రమములకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మరియు బొబ్బిలి రాజుల అభిమానులు అందరూ హాజరు కావాలని పట్టణ టిడిపి అధ్యక్షులు, రాంబార్కి శరత్ బాబు పిలుపునిచ్చారు.

గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఐటిడిఎ వద్ద రాత్రి బస : యూటీఎఫ్

విశాలాంధ్ర-బెలగాం: గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు పార్వతీపురం ఐటిడిఏ వద్ద రాత్రి బస అనే పోరాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. రమేష్, ఎస్. మురళీ మోహనరావులు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 6న ఒక రోజు నిరాహార దీక్ష చేసామని అయినా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు, ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అందుకని ఈ నెల 19 సోమవారం సాయంకాలం 7 గం. నుండి మంగళవారం ఉదయం 5 గం. వరకు యుటిఎస్ ఆధ్వర్యంలో పార్వతీపురం ఐటిడిఎ వద్ద రాత్రి బస కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి అధికసంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. పిజి, హెచ్ఎంలు, ఎస్ఎ క్యాడర్ పోస్టులను ప్రమోషన్ భర్తీ చేయాలని, సవర భాషా వాలంటీర్లను నియమించాలని, సిఆర్టీలందరినీ రెగ్యులర్ చేయాలని, పండిట్, పిఈటి పోస్టులను అప్ గ్రేడ్ చేయాలని, 10 నెలలుగా బకాయిలున్న మెస్ చార్జీలను చెల్లించాలని, ఎఎన్ఎం లను నియమించాలని, ఐటిడిఎ డిప్యూటీ ఈడి పోస్టును సీనియర్ హెచ్ఎం ద్వారా భర్తీ చేయలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి జరగాలంటే మోడీ మళ్ళీ ప్రధాని అవ్వాలి

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దేవరీశ్వరరావు శనివారం విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పాలనలో జాతీయ రహదారులు ఏపీలో ఎంత అభివృద్ధి చెందాయని 2014 సంవత్సరం నుండి చూసుకుంటే ఈరోజు అంతకంటే రెండింతల మేర అభివృద్ధి సాధించిందని దేశంలో ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేకమైన అభివృద్ధి నిధులు రోడ్ల విస్తరణలో స్పెషల్ నిధులు బంధం పథకం కింద ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఇచ్చిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు రాష్ట్రంలో బీజేపీ అధికారం లేకపోయేప్పటికీ ఎటువంటి వివక్ష చూపించకుండా ఏపీ అభివృద్ధికి నిధులు అందజేయడంలో మోడీ పాలనకు సాటి వేరే ప్రభుత్వాలు లేవని కొనియాడారు. గ్రామీణ శాఖ యువజన కింద గ్రామాల్లో ఉన్న రోడ్లు అన్ని కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు ద్వారా నిర్మించబడ్డాయని సుమారు 3500 కిలోమీటర్లు సీసీ రోడ్లు రాష్ట్రంలో వేయబడ్డాయని మోడీ చేసిన తొమ్మిదేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు ఏ పథకానికి ఎంత నిధులు ఇచ్చారని విషయాలు రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు ప్రతి గ్రామానికి చేరువేస్తామని కరపత్రాల ద్వారా తెలియచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు దేవర ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకునేందుకే ప్రతి ఇంటికి ...

జగనన్న సురక్ష పై అవగాహనలో ప్రత్యేక అధికారి రాంగోపాల్

విశాలాంధ్ర-జామి: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందాల్సిందేనని, ఈ క్రమంలో ఎక్కడైనా ఇబ్బందులు కలిగితే వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత మనపై ఉందని మండల ప్రత్యేక అధికారి రాంగోపాల్ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి జగనన్న సురక్ష పథకం పై అవగాహన కల్పించారు. ఈనెల 23 నుంచి ఈ సురక్ష పథకం అమలులోకి వస్తుంది అన్నారు. అందులో భాగంగా ప్రతి ఇంటికి జల్లెడ పట్టాలని, ప్రతి ఇంటిలో సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు .ప్రధానంగా సంక్షేమ పథకాలు అందని వారి వివరాలను సేకరించి పూర్తిస్థాయిలో ఆగస్టు 1న వారికి లబ్ది కలిగేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉంది అన్నారు. వివిధ సర్టిఫికెట్లు, మంజూరు ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలపై పూర్తిస్థాయిలో తెలుసుకోవా లన్నారు. బృందాలుగా ఏర్పడి ఈ పర్యటనను విజయవంతం చేయాలని, ఎటువంటి సమస్యలు లేని ఇంటి నుండి వారి ఆశీస్సులు తీసుకొని రావాలని రావాల్సి ఉందన్నారు. జగనన్నకు చెబుదాం పథకానికి అనుబంధంగా నెల రోజులు పాటు కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిపి పాల్గొనాలని కోరారు. ఈ అవగాహన సమావేశంలో మండల అభివృద్ధి అధికారి ఎం.సతీష్, తాసిల్దార్ జి.హేమంత్ కుమార్ ,ఇంచార్జ్ ఈవోపీఆర్డి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు..

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు పెదమేడపల్లి మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-మెంటాడ : మెంటాడ మండలం పెదమేడపల్లి గ్రామంలో గల మోడల్ స్కూల్ విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ జూడో ఓపెన్ సెలక్షన్ ట్రైల్స్ ఫర్ బాయ్స్ అండ్ గర్ల్స్ కు నలుగు విద్యార్థులు అర్హత సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ జి. వేణుగోపాల్ రావు తెలియజేశారు వ్యాయామ ఉపాధ్యాయుడు మాట్లాడుతూ లిశ్రావణి, యశోద, రమ్య, గాయత్రిలి మే నెల 30వ తారీఖున కొట్టక్కి జిల్లా పరిషత్ హై స్కూల్ వేదిక జరిగిన ట్రైల్స్ లో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని వీరు ఈనెల తేదీ 17 18 19 లలో తిరుపతిలో జరిగే జాతీయస్థాయి జట్ల ఎంపికకు హాజరవుతారని వీరిని జిల్లా జూడో అసోసియేషన్ చైర్మన్ రౌతు వాసుదేవరావు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు నల్ల వెంకట నాయుడు జూడో అసోసియేషన్ సెక్రెటరీ రత్న కిషోర్ అభినందించారని తెలియజేశారు. ప్రిన్సిపల్ జి.వేణుగోపాలరావు మాట్లాడుతూ రాష్ట్ర పోటీలో కూడా ప్రతిభ కనబడుచాలని విద్యార్థులు వెళ్లేందుకు తగు ఏర్పాటు చేస్తామని వ్యాయామ ఉపాధ్యాయుడు చింతల రాజేష్ ను అభినందిస్తూ మరెన్నో పథకాలు సాధించేలా కృషిచేయాలని తెలియజేశారు ఉపాధ్యాయులు గ్రామ ప్రజల హర్షం వ్యక్తం చేశారు.

పేదలపై విద్యుత్ చార్జీల భారం

డిసీసీ అధ్యక్షులు రమేష్ కుమార్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు కరెంట్ బిల్లు పట్టుకుంటే షాక్ కొడుతుందని విజయనగరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి అధికారం వచ్చాక విపరీతంగా విద్యుత్ చార్జీలు పెంచారని తెలియజేశారు. నాలుగేళ్లు పరిపాలనలో ఎడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచి, వినియోగదారుల పైన రూ.17,723 కోట్ల అదనపు భారం మోపారని పేర్కొన్నారు. తిరిగి విద్యుత్ చార్జీలతో ప్రజలు, రైతులు అవస్థలు పడుతుంటే సర్దుబాటు పేరుతో రూ. 11,270 కోట్లు అదనపు భారం మోపరన్నారు .వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగిస్తే రూ. 6888 కోట్లు, డొమెస్టిక్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే రూ.13 వేల కోట్లు అదనపు భారం పడుతుందని పేర్కొన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే రివర్స్ షాక్ తప్పదని ప్రజలు ఫ్యాను తిరగకుండా చేస్తారని హెచ్చరించారు.

సబ్ సెంటర్ పరిశీలించిన డిఎం హెచ్ఓ

విశాలాంధ్ర-కురుపాం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.జగన్నా థరావు కురుపాం సబ్ సెంటర్ ను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మందులు వివరాలు ఎంఎల్ హెచ్పపీ ,ఎఎన్ ఎం లను అడిగి తెలుసుకున్నారు. అలాగే గర్భిణీ వివరాలు, హై రిస్క్ కేసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎన్.సి.డి.సిడి హెల్త్ ఐడి లు వేగవంతంగా చేయాలని ఆదేశించారు. అలాగే ఆశా వర్కర్లు సెల్ ఫోన్ పరిశీలించారు. ఈయన వెంట ఏపిడి మాలజీ సెల్ డాక్టర్ నవీన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

పొన్నూరు కోడలిని ఫీల్డ్ అసిస్టెంట్ గా ఎలా నియమిస్తారు

విశాలాంధ్ర-మెంటాడ: మెంటాడ గ్రామానికి చెందిన పల్లి సరస్వతిని జి.టిపేట ఫీల్డ్ అసిస్టెంట్ గా ఎలా నియమిస్తారని ఉపాధి వేతనదారులు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చలుమూరి వెంకటరావుతో కలసి ఎంపిడిఓ కు శనివారం పిర్యాదు చేశారు. ఆమె వ్యవహారంపై గతంలో పిర్యాదు చేశామని ఫిర్యాదులు పట్టించుకోకుండా, విచారణ జరపకపోవడం ఏమిటని ప్రశ్నించారు.ఆమె రాజకీయం చేయడమే కాక తగాదాలు సృష్టిస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. వైసీపీ మద్దతు దాడులకు కొమ్ము కాస్తు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి కొమ్ము కాస్తున్నారనీ అన్నారు.

జగనన్న సురక్ష జూన్ 23 నుంచి ప్రారంభం

విశాలాంధ్ర-మక్కువ: మక్కువ మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో మీటింగ్ భాగంగా పంచాయతీ కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్లు వీఆర్వోలు మీటింగ్ జరపడం జరిగింది మాకు తాసిల్దార్ ఎమ్మార్వో సూర్యనారాయణ మక్కువ ఎంపీడీవో సూర్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు ఆనందోబ్రహ్మ

విశాలాంధ్ర-బొబ్బిలి: యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ ఆధ్వర్యంలో సకల కళా వేదిక ఆనందోబ్రహ్మ 13 వ నెల ప్రదర్శన జూన్ 18, ఆదివారం సాయంత్రం ఐదున్నర నుంచి ఏడున్నర వరకు స్థానిక శ్రీ కళాభారతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు ఎం విజయ మోహన్రావు గురువారం తెలిపారు. స్థానిక అభ్యుదయ హైస్కూల్లో గురువారం ఉదయం జరిగిన ఆనందోబ్రహ్మ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల నెలా రంగస్థలం పేరిట ఇప్పటివరకు 12 ప్రదర్శనలు నిరవధికంగా ఇచ్చామని, ఈ 13వ ప్రదర్శన లో అన్ని రంగాల పౌరాణిక, చారిత్రక, సాంఘిక, జానపద కళలనీ ప్రతి బింబించే ప్రత్యేక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. కేవలం పది రూపాయల టికెట్తో అన్ని వయసుల వారిని రెండు గంటలసేపు అలరిస్తుందన్నారు. ఆసక్తిగల ఔత్సాహిక కళాకారులు తమను 9440744741 లో సంప్రదించాలని కోరారు. గౌరవ అధ్యక్షురాలు సి.హెచ్. శారద, ఏన్నా బాబు డి.వి.అప్పారావు,తదితర్లు పాల్గొన్నారు.